విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 14, అక్టోబర్ 2024

సుబ్బరాయుడి సన్నిధిలో జిల్లా కలెక్టర్ దంపతులు

విశాలాంధ్ర-పాణ్యం: ప్రముఖ శైవ క్షేత్రం మండల పరిధిలోని ఎస్.కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో జిల్లా కలెక్టర్ రాజకుమారి దంపతులు ఆదివారం పూజలు నిర్వహించుకున్నారు. ముందుగా ఆలయ ఈవో రామకృష్ణ, ప్రధాన అర్చకులు నారాయణస్వామి, సురేష్ స్వామి, కిట్టయ్య స్వామి ఆలయ మర్యాదలైన పూర్ణకుంభంతో జిల్లా కలెక్టర్ దంపతులకు స్వాగతం పాలికారు. జిల్లా కలెక్టర్ దంపతులు స్వామివారికి, నాగ లింగేశ్వర స్వామికి పంచామృతాభి షేకములు, పలు విశేష పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ శాలువాతో పూలమాలతో ఘనంగా సత్కరించి, తీర్థ ప్రసాదంలు అర్చకులు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఆవాసాల మధ్య పందుల సంచారం

- ఎక్కడపడితే అక్కడ పందుల గుంపు ప్రత్యక్షం
- హడలిపోతున్న గ్రామస్తులు

విశాలాంధ్ర-రుద్రవరం: మండల కేంద్రంలో నివాసాల మధ్య పందుల సంచారం రోజురోజుకు పెరిగి పోతుందని గ్రామస్తులు ఆవే దన వ్యక్తం చేస్తు న్నారు. గ్రామంలో నిత్యం ప్రజలు తిరిగే రద్దీ ప్రాంత మైన డొంక, పెద్ద మ్మ బైలు, సంత మార్కెట్, హరిజన పేట, ఉన్నత పాఠ శాల, ప్రాథ మిక ఆరో గ్య కేంద్రం, దళిత కాల నీలలో పందులు నిత్యం మురికిని తింటూ దుర్వా సనతో సంచరిస్తున్నాయన్నారు. గ్రామంలో ఎక్కడ పడితే అక్కడ పందులు గుంపులు గుంపులుగా ప్రత్య క్షమౌ తున్నాయన్నారు. దీంతో గ్రామంలో అనేకసార్లు వాహనదారులు, కూలీలు, విద్యార్థులు, వృద్ధులు ఎంతో మంది కింద పడి గాయాల పాలై సంఘటనలు కోకొల్లలు. పందుల గుం పుల సంచారం తో గ్రామంలో దుర్వాసన వెదజల్లు తుందన్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసు కోవాలని లేదంటే గ్రామంలో పందుల సంచారం దాటికి ప్రజలు విష జ్వరాల బారిన పడాల్సి వస్తుందన్నారు.

ఒరిగిపోయిన జ్ఞాన కెరటం

విశాలాంధ్ర-డోన్ : ఒరిగిపోయిన జ్ఞాన కెరటం ప్రొఫెసర్ సాయిబాబా అని వక్తలు అన్నారు. సీపీఐ,ఎస్టీయు,ఐ ఏ ఎల్, ఏఐవైఎఫ్, ఏఐటీయూసీ సంఘాల ఆధ్వర్యంలో గాంధీ సర్కిల్లో కొవ్వొత్తులతో ఆదివారం నివాలర్పించారు. మానవ హక్కులనేత ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ సాయిబాబా మరణం దేశ ప్రజలకు తీరని లోటని సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, ఏటీసీ జిల్లా అధ్యక్షులు సుంకయ్య, ఎస్టీయూ రాష్ట్ర నాయకులు సుంకన్న, ఐఏఎల్ నాయకులు రాగుల రాముడు మాట్లాడుతూ ప్రొఫెసర్ సాయిబాబా మానవ హక్కుల ఉల్లంఘన జరిగిన ప్రతిసారి స్పందించే వాడన్నారు. ఢిల్లీ యూనివర్సిటీలో విద్యార్థులకు తరగతులు బోధిస్తూనే మరోవైపు పేద ప్రజలు ప్రజలకు అన్యాయం కలిగిన ప్రతిసారి చురుగ్గా స్పందించేవాడన్నారు. ప్రొఫెసర్ సాయిబాబాను బీజేపీ ప్రభుత్వం అక్రమంగా కొరిగావు కేసులో నిర్బంధించి తొమ్మిదేళ్ల పాటు అక్రమంగా జైల్లో పెట్టడం సిగ్గుచేటు అన్నారు. ఎన్ఐఏ అధికారులు అనేక విధాలుగా జైల్లో నిర్బంధించి, హింసించినా తాను నమ్మిన సిద్ధాంతం కోసం, మానవ హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించాడన్నారు. ఈ కార్యక్రమంలో ధోన్ న్యాయవాద సంఘం అధ్యక్షుల టి.వేణుగోపాల్ గౌడ్, న్యాయవాదులు శివరామకృష్ణ, జబీఉల్లా, బొంతరాల గ్రామ సర్పంచ్, న్యాయవాది రవి మోహన్,ఎస్టీయు సీనియర్ నాయకులు రమణ, ప్రజా సంఘాల నాయకులు ప్రభాకర్, శివప్రసాద్, మోటారాముడు,చంద్రశేఖర్, ఏఐవైఎఫ్ నాయకులు రానథ్ యాదవ్, మంగమూరి సురేంద్ర, రామ్మోహన్, అబ్బాస్, పుల్లయ్య, అన్వర్, వెంకటేష్ గౌడ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు మనోజ్ తదితరులు పాల్గొన్నారు

ప్రొఫెసర్ సాయిబాబా మృతి బాధాకరం

విశాలాంధ్ర - నందికొట్కూరు : నమ్మిన సిద్ధాంతం పట్ల మొక్కవోని విశ్వాసం, దృఢ సంకల్పంతో పనిచేస్తూ కమ్యూనిస్టులకు ఆదర్శప్రాయుడైన ప్రొఫెసర్ సాయిబాబా మరణం బాధాకరమని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రఘు రామ్మూర్తి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆదివారం పట్టణంలోని స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ దాదాపు తొమ్మిదేళ్ల పాటు జైళ్లోమగ్గి అనారోగ్యం పాలై తీవ్ర ఇబ్బందులకు, అణచివేతకు గురై ఇటీవలే విడుదలైన ప్రొఫెసర్ సాయిబాబా మృతి చెందారన్నారు. ఆయన మృతి బాధాకరమన్నారు. ఆయన మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ జోహార్ కామ్రేడ్ ప్రొఫెసర్ సాయిబాబా అంటూ ఘన నివాళ్లు అర్పించారు.

ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ

విశాలాంధ్ర -నందికొట్కూరు : నియోజవర్గ పరిధిలోని పగిడాల మండలం ముచ్చుమరి గ్రామంలో ఆదివారం నంద్యాల ఎంపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బైరెడ్డి శబరి శివుని దేవాలయం నందు దుర్గమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారి కుటుంబ సభ్యులు, ప్రముఖ పారిశ్రామికవేత్త బైరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి కుటుంబ సమేతంగా గ్రామస్తులతో పాల్గొని అమ్మవారకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నిర్వాహక అధ్యక్షులు కాకరవాడ చిన్న వెంకటస్వామి, నందికొట్కూరు ఫ్యూచర్ ఎమ్మెల్యే కొండపోగు చిన్న సుంకన్న, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ విజేత బాచేపల్లె జట్టు

విశాలాంధ్ర - చాగలమర్రి: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరిగిన సిద్ధిక్ మెమోరియల్ రాయలసీమ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్లో విజేతగా బాచేపల్లె జట్టు నిలిచింది. తుదిపోరులో బాచేపల్లె జట్టు చాగలమర్రి సిద్ధిక్-2 జట్టుపై 24-26, 25-13, 15-11 స్కోర్ తేడాతో విజయం సాధించింది. మూడో స్థానం కోసం జరిగినటువంటి మ్యాచ్లో ఖాజీపేట జట్టు టంగుటూరు జట్టుపై విజయం సాధించి మూడో స్థానాన్ని కైవసం చేసుకుంది. విజయం సాధించిన జట్టు కు మొదటి బహుమతి రూ.10 వేలు దాత గడెకారి మహమ్మద్, రెండవ బహుమతి రూ.7 వేలు ఆలంసా గారి ఖలీల్, ఆకుల ఇర్షాద్, మూడో బహుమతి రూ.5 వేలు పీడీ దాదాపీర్ అందజేశారు. కార్యక్రమంలో షరీఫ్, భార్గవ్, అలీ, నరేష్, అబుబకర్, జుబేర్, అల్తాఫ్, షాహిద్, అలెక్స్ పాల్గొన్నారు.

అఖండ ధార్మిక సమ్మేళన ర్యాలీ

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని కనకాద్రిపల్లి గ్రామంలో అయ్యప్ప స్వామి సేవా సమితి ఆధ్వ ర్యంలో అఖండ ధార్మిక సమ్మేళన ర్యాలీని ఆదివారం నిర్వ హించారు. ధార్మిక సమ్మేళన ర్యాలీలో గ్రామ పెద్దలు,ప్రజలు భారీగా పాల్గొన్నారు. హిందూ మత గొప్పతనం,సనాతన ధర్మ పరిరక్షణ, హిందువుల్లో ఐక్యత చైతన్యం, అన్య మత ప్రచారాన్ని అడ్డుకోవడం, మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవడం సమ్మేళన ర్యాలీ ముఖ్య ఉద్దేశమని నిర్వాకులు తెలిపారు. సమ్మేళన ర్యాలీలో వీఆర్ లక్ష్మిరెడ్డి, పెద్దిరెడ్డి, శివ శంకరుడు, చంద్రమోహన్ గౌడ్,భవాని తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదరణ పొందిన అర్బన్ క్రూయిజర్ హైరైడర్

విశాలాంధ్ర - పాణ్యం: అత్యంత ప్రజాదరణ పొందిన అర్బన్ క్రూయిజర్ హైరైడర్ అని టొయోటా కిర్లోస్కర్ మోటార్, సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శబరి మనోహర్ ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ కొత్త ఫెస్టి వల్ లిమిటెడ్ ఎడిషన్ ప్రీమియం యాక్సెసరీస్ ప్యాకేజీ, స్టయిల్, స్మార్ట్‌నెస్ సౌకర్యంను జోడిస్తుందని తెలిపారు. 2022లో విడుదల నాటి నుండి అత్యా ధునిక సాంకేతికత, డైనమిక్ పనితీరు, అత్యుత్తమ ఇంధన సామర్థ్యం, స్థిరమైన మొబిలిటీని అందించడంలో టికెఎం నిబద్ధతకు చిహ్నంగా దేశవ్యాప్తంగా వినియోగదారుల హృదయాల్లో ప్రత్యేక స్థానన్నారు. ఈ నెల 31 వరకు దేశంలోని డీలర్‌షిప్‌లలో అందుబాటులో ఉంచిన అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్‌ను ఎంచుకునే కస్టమర్‌ల కోసం విలువైన కాంప్లిమెంటరీ ప్యాకేజీని టికెఎం అందిస్తోందని చేస్తున్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో, డోన్

ఓ.యస్.నెం. 235 / 2023

కొండపల్లి లక్ష్మణ్ - వాది

వర్సెస్

కుందూరు జయరాముడు - ప్రతివాది

ప్రతివాదికి సమను

టు,
కుందూరు జయరాముడు తండ్రి చిన్న కేశన్న, లారీ డ్రైవర్, ఇం.నెం. 2-48, గూటుపల్లి గ్రామము, రంగాపురం పోస్టు, బేతంచెర్ల మండలం, నంద్యాల జిల్లా.

పై దావానందు వాది తనకు రావలసిన బాకీని రాబట్టుకొనుటకు గాను మీపై రావాను పై కోర్టులో దాఖలు చేసినారు. కావున మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల పై తెలిపిన కోర్టు వారి ఎదుట తేదీ: 24-10-2024 ఉదయం గం॥ 10:30 ని॥ములకు మీరుగాని లేక మీ తరుపు వకీలు ద్వారా గాని తప్పక హాజరై తెలుపుకొవలసినది. లేనియెడల మీ పరోక్షమునందు దావా తీర్మాణము చేయబడును.

వాయిదా: 24-10-2024

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

కానాల మహేష్
వాది తరుపు న్యాయవాది,
డోన్ - 518222.
సెల్ నెం. 9441656595

అలరించిన దసరా వేషాల పోటీలు

విశాలాంధ్ర - నంద్యాల : దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని నంద్యాల సాంస్కృతిక చరిత్రలో భాగమైన దసరా వేషాల పోటీలు మున్సిపల్ టౌన్ హాల్లో ఉన్న కళారాధన బహి రంగ వేదికపై ఘనంగా జరి గాయి. మధుర స్వీట్స్, నంద్యాల బ్లడ్ సెంటర్, కళారాధన సంస్కృతిక సంస్థ, నంద్యాల కమ్యూనికేషన్స్ సహకారంతో, నిర్వాహకులు రాజా హుస్సేన్, లింగారెడ్డిల పర్యవేక్షణలో ఈ పోటీలు నిర్వహించారు. దసరా వేషాల పోటీలకు ముందు శాస్త్రీయ, ఆధునిక నృత్యాల్లో వందలాదిమంది బాల బాలికలు ప్రదర్శ నలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయ కులు ఫయాజ్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసిరెడ్డి, కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ, పార్టీ నాయ కులు కలీల్, కౌన్సిలర్ నాగార్జున, జనసేన నాయకులు సుధాకర్ హాజరై ప్రదర్శనలు తిలకించి, నృత్య ప్రదర్శన చేసిన కళాకారులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా ఫయాజ్, తులసి రెడ్డి, డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ దసరా వేషాలు నంద్యాల సాంస్కృతిక వైభవంలో ఒక భాగమని, వాటిని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. ప్రతి ఏటా ఈ దసరా వేషాల పోటీలు నిర్వహించడానికి సహకారం అందజేస్తామ న్నారు. ప్రథమ బహుమతిగా రూ.40 వేలను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ద్వితీయ బహుమతి శాంతిరాం విద్యాసంస్థల డైరెక్టర్ వమిద్దె శివరాం రూ.30 వేల, తృతీయ బహుమతి రూ.20వేలు అన్సర్ జువెలర్స్ సౌజన్యంతో అందజేస్తున్నారు.

స్ఫూర్తి అనాథాశ్రమానికి రూ.50 వేల విరాళం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని స్ఫూర్తి అనాథాశ్రమానికి కోవెలకుంట్లకు చెందిన దంపతులు తమ కుమారుడి పేరు మీద రూ.50 వేలు విరాళంగా అంద జేశారు. ఆళ్లగడ్డలో నిర్మిస్తున్న స్ఫూర్తి అనాథాశ్రమానికి కోవెలకుంట్ల పట్టణానికి చెందిన రామ సుబ్బారెడ్డి, స్రవంతి దంపతులు వారి కుమారుడు రణధీర్ రెడ్డి పేరున రూ.50 వేలను నిర్వాహకులు నాగేశ్వర్ రెడ్డికి విరాళంగా అందజేశారు. నాగేశ్వర్ రెడ్డి విరాళం అందజేసిన దంపతులకు ధన్యవాదాలు తెలియజేశారు. కోవెలకుంట్ల దంపతులు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం కృషి చేస్తున్న స్ఫూర్తి అనాథాశ్రమానికి ప్రతి ఒక్కరూ సహకారం అందించాలన్నారు.

రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత

విశాలాంధ్ర -కొలిమిగుండ్ల : రైతుల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను టీడీపీ ప్రభుత్వం ఇస్తుందని ఆ పార్టీ మండల అధ్యక్షులు మూలే రామేశ్వర రెడ్డి అన్నారు. మండలంలోని కమ్మవారిపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారిని బి.జ్యోతి ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీ శనగ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల రైతులు రబిలో వర్షాధారంగా సెనగ పంటను సాగు చేస్తారన్నారు. ప్రభుత్వం సబ్సిడీపై సెనగ విత్తనాలను రైతులందరికీ అందిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి చూసినతో సబ్సిడీ శనగ విత్తనాల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాందాస్, వెంకటేశ్వరరావు, ఆదినారాయణ, చెన్నయ్య, ఏఈఓ నాగరాజు, వీపీ ఏమనోహర్, హసీనా బేగం తదితరులు పాల్గొన్నారు.

కొత్త స్టేడియంలో సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని ఎద్దుల పాపమ్మ ప్రభుత్వ కళాశాల మైదానంలో ఉన్న కొత్త స్టేడియంలో సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని కాటన్ బోర్డు మాజీ డైరెక్టర్, తాలూకా టీడీపీ నాయకులు సీపీ శ్రీనివాసరెడ్డిలు అన్నారు. షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు ఆదివారం సీపీ శ్రీని వాసరెడ్డిని కలవడం జరిగింది. ఈ సందర్భంగా క్రీడాకారులు స్టేడియం ముందు భాగంలో రోడ్డు, లోపల సెల్ఫులు, తాగునీటి సరఫరా, అక్కడ పని చేసే వారి జీతభత్యాలు గురించి ఆయన దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సమస్యలను స్టేడియం చైర్మెన్, ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దృష్టికి తీసుకెళ్తానని మాట ఇచ్చారు. తనవంతుగా రూ.15 వేలు అందజేస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు డా.గంగన్న, శంకర్ రెడ్డి, సంజీవ, సి.బాబు, రమేష్ బాబు, మహేష్, రామక్రిష్ణ, అమర్, శివ, ప్రవీణ్ , ఉదయ్, పవన్, కోచ్ సుబ్బారాయుడు, భువన శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి ఫ్యామిలీ డాబాను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర -నందికొట్కూరు: పట్టణంలోని కర్నూలు రోడ్డు ఈద్గా ఎదురుగా ఉన్న రెడ్డి ఫ్యామిలీ డాబాను ఆదివారం నియోజవర్గం ఎమ్మెల్యే జయ సూర్య, టీడీపీ నందికొట్కూరు ఇన్చార్జి గౌరు వెంకటరెడ్డి, మాంద్ర లింగారెడ్డిలు ప్రారంభించారు. ముందుగా వారికి డాబా ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరుకు చెందిన టీడీపీ నాయకులు కాజముద్దీన్ కుమారుని వివాహ వేడుకలలో ఎమ్మెల్యే జయ సూర్య ముఖ్యఅతిథిగా పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ మద్దూరు హరిసర్వోత్రం రెడ్డి, యువ నాయకులు ఉదయ్ కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ: మండలంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ముగిశాయి. తొమ్మిది రోజులపాటుగా అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. శనివారం దసరా పండుగ సందర్భంగా మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉయ్యాలవాడలో అగస్తీశ్వర, శ్రీ కోదండరామ స్వామి, రామాలయం ఆలయాల్లో వెలసిన శివపార్వతులు, సీతారాముల ఉత్సవమూర్తులను ప్రత్యేక పల్లకిలో కొలువులో ఉంచి గ్రామోత్సవం చేపట్టారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శమీ వృక్షం వద్దకు ఉత్సవ మూర్తలను మంగళ వాయిద్యాల మధ్య ఊరేగింపుగా గ్రామస్తులు తీసుకువెళ్లారు. వేద పండితులు భాస్కర శర్మ, రవికుమార్ శర్మ, మోహనకృష్ణలు జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు.

విశాలాంధ్ర - బనగాన పల్లె: మండలంలోని శ్రీ కాశీ విశాలాక్ష్మి ప్రతిరూపమైన నందవరం శ్రీ చౌడేశ్వరీ దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు శనివారం అత్యంత వైభ వంగా ముగిశాయి. తొమ్మిది రోజులు పాటు శ్రీ చౌడేశ్వరి మాత వివిధ అలంకారాలతో భక్తులకు దర్శనమిచ్చి దర్శనం ఇచ్చారు. పదో రోజు విజయదశమి రోజున శ్రీ చౌడేశ్వరి నిజరూపమైన శ్రీ చౌడేశ్వరి దేవి అలంకారంతో భక్తులకు దర్శనం ఇచ్చి ఆశీస్సులు అంద జేశారు. కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వా హణా ధికారిణిజి. కామేశ్వరమ్మ, మాజీ చైర్మన్ కుమార్ రెడ్డి పాల్గొని భక్తులకి ఎలాంటి ఇబ్బందీ లేకుండా పర్యవేక్షించారు. భక్తులకి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: మండల పరిధిలోని వల్లంపాడు గ్రామంలో శనివారం విజయదశమి పండుగ రోజున భారత్ గ్రంథాలయాన్ని ఉమ్మడి కర్నూలు జిల్లా గ్రంథాలయ సంఘం అధ్యక్షులు పల్లె నరసింహారెడ్డి, వల్లంపాడు గ్రామ సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి, పెద్దలతో కలిసి గ్రంథాలయాన్ని ప్రారంభించారు. వల్లంపాడు గ్రంథాలయానికి 150 పుస్తకాలు పకృతి పీఠం ఆధ్వర్యంలో ఉచితంగా అందజేశారు. పల్లె నరసింహారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో యువతి,యువకులు గ్రంథాలయాన్ని వినియోగించుకోవాలని, పోటీ పరీక్షల్లో నెగ్గి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి నారాయణరెడ్డి, పెద్దరామిరెడ్డి బ్రహ్మానంద రెడ్డి, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

వర్షాలపట్ల రైతులు తీసుకోవాల్సిన చర్యలు

విశాలాంధ్ర - వెలుగోడు : వాతావరణ శాఖ ద్వారా తెలిపిన సమాచారం మేరకు ఈ నెల 16 వ తేది వరకు వర్ష సూచన ఉంది. రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ప్రస్తుత పంటలను కాపాడుకోవాలని ఏవో పవన్ కుమార్ తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంట పాలు పోసుకునే దశలో ఉన్నందున వర్షం ఎక్కువైతే, పొలాల్లో నీరు నిలబడకుండా బయటికి పంపాలన్నారు. వీలైనంత వరకు పైపాటి ఎరువులు వేసుకోకూడదని, అవసరం అయితే వర్షం తగ్గిన తర్వాత పైపాటి ఎరువులు వేసుకోవాలన్నారు.

ఘనంగా అమ్మవారి వసంతోత్సవం

విశాలాంధ్ర-అవుకు: పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో జరుగుతున్న దేవి శరన్నవ రాత్రి ఉత్స వాలలో భాగంగా ఆదివారం అమ్మ వారి వసంతోత్సవ కార్యక్రమాన్ని ఆర్యవైశ్యులు ఘనంగా నిర్వహించారు. అందంగా అలం కరించిన ట్రాక్టర్‌పై అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఉంచి, పట్టణ పుర వీధుల గుండా ఆర్యవైశ్యులు ఆనందంగా నృత్యాలు చేస్తూ, రంగులు చల్లుకుంటూ గ్రామోత్స వాన్ని నిర్వహించారు. సాయంత్రము గూడూరు సుబ్బ నరసయ్య, గూడూరు రుక్మిణమ్మలు పూజ ఉభయదారులుగా అమ్మవారికి పవళింపు సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. అమ్మవారి పవ ళింపు సేవా కార్యక్రమంతో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మేడం ఆంజనేయులు, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు తాలేపల్లి నాగేంద్ర, ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు జూటూరు రాజ్యలక్ష్మి, తల్లం నాగభూషణం, మల్లెల ఆంజనేయులు, మేడం పార్వతీశం, జూటూరు వెంకట సత్య నారాయణ, మేడం రవి శంకర్, నాగ రాజు, మల్లెల సునీల్ కుమార్, జీవీ సుబ్రహ్మణ్యం, బాబి, రాజేష్, మారం వెంకటరమణ, మేడం సతీష్, తాలేపల్లి జనార్ధన్, ప్రవీణ్, ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

ఆస్ట్రేలియా విక్టోరియన్ పార్లమెంట్ సమావేశాలకు ఎంపీకి ఆహ్వానం

విశాలాంధ్ర - నంద్యాల : ఆస్ట్రేలియా విక్టోరియన్ లెజిస్లేటివ్ సెషన్‌కు హాజరైన భారత పార్ల మెంటు సభ్యులు, భారతీయ సంతతికి చెందిన ఆరోగ్య సంరక్షణ నిపుణులను సత్క రించి, గౌరవించాలని ఆస్ట్రేలియా ప్రభు త్వం నిర్ణయించి నంద్యాల ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరికి ఆహ్వానం పంపారు. ఆస్ట్రే లియా దేశం మెల్బోర్న్, విక్టోరియా ప్రభుత్వ శాసన మండలి విప్, ఎంపీలీ తర్లామిస్ భారత దేశంలోని నంద్యాల పార్లమెంట్‌కు ప్రాతినిధ్యం వహి స్తున్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఆహ్వానం పంపారు. డాక్టర్ బైరెడ్డి శబరి వారి ఆహ్వానాన్ని అంగీ కరించారు. ఈ నెల 17 నుండి 19 వరకు జరిగే విక్టోరియన్ పార్ల మెంటు సమా వేశానికి హాజరవు తున్నట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. మన దేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ ప్రసంగించగలనని, భారత దేశ సాంస్కృతిక, ప్రభుత్వ సంబంధాలను పెంపొందిం చడంలో ఒక ముఖ్యమైన ఘట్టాన్ని ప్రదానం చేస్తానని శబరి వివరించారు. నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విక్టోరియా ప్రభుత్వం మద్దతుతో ఆస్ట్రేలియా నిర్వహించే కార్య క్రమంలో గౌరవ అతిథిగా హాజరవుతారు. ఆస్ట్రేలి యన్ కమ్యూనిటీకి విశిష్ట సేవలందిస్తున్న భారతీయ సంతతికి చెందిన వైద్యులు, నర్సుల అసాధారణమైన సహకారాన్ని జరుపుకోవడం, గుర్తించడం ఈ ఈవెంట్ లక్ష్యమన్నారు. ఈ గుర్తింపు ఆస్ట్రేలియాలో ఆరోగ్య సంరక్షణ సేవలను బలోపేతం చేయడంలో భారతీయ వారసత్వానికి చెందిన ఆరోగ్య సంరక్షణ నిపుణులు పోషిస్తున్న కీలక పాత్రను హైలైట్ చేస్తుందని, రెండు దేశాల మధ్య శాశ్వతమైన సంబం ధాన్ని బలోపేతం చెబుతుందన్నారు. తనకు ఈ అవ కాశం కల్పించిన ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌లకు వ్యక్తిగతంగా కృతజ్ఞతలు తెలిపారు. దేశం, ఆంధ్ర రాష్ట్రం గర్వపడేలా పని చేస్తానని ఎంపీ శబరి అన్నారు.

// సంక్షిప్త సమాచారం //

నేడు పీజీఆర్ఎస్ ప్రజా వినతుల స్వీకరణ రద్దు

విశాలాంధ్ర - నంద్యాల: ఈ నెల 14 తేదీ పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు, మద్యం దుకాణాల టెండర్ల ప్రక్రియ ఉన్న నేపథ్యంలో ఈ సోమవారం నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆదివారం తెలిపారు. సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్‌లోని సెంటినరీ హాలులో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా ప్రజలు వ్యయ ప్రయాసల కోర్చి జిల్లా కేంద్రానికి రావద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

గల్లంతైన యువకుడు మృతి

విశాలాంధ్ర- బనగానపల్లె: గత శనివారం యాగంటి పల్లె గ్రామానికి చెందిన బోయ మధు రిషి ఎస్సార్బీసీ కాలువలో పడి గల్లంతయ్యాడు. ఆదివారం అతని మృతదేహం లభ్యమైంది. మధు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేస్తున్నారు.

వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి సేవలో టౌన్ సీఐ

విశాలాంధ్ర -బనగానపల్లె : పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని బనగానపల్లె టౌన్ సీఐ కృష్ణయ్య యాదవ్ ఆదివారం దర్శించుకున్నారు. శాలలోని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అమ్మవారి ప్రసాదాలను సీఐకి అందజేశారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య ఎస్ఎస్ఎం శ్రీరామ సుబ్రహ్మణ్యంలు సీఐ కృష్ణయ్య యాదవ్‌ను దృశ్యాలతో సన్మానం చేశారు. తేజ యాదవ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు గుండా రవి, నల్లగట్ల వెంకటేశ్వర్లు, అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

వరద బాదితులకు ఆర్థిక సాయమందించిన రైతు

విశాలాంధ్ర - నంద్యాల : మహానంది మండలం సీతారామపురం గ్రామానికి చెందిన రైతు పెరుమాల్ల బాల వెంకటయ్య రూ.10 వేల చెక్కును విజయవాడ వరద బాధితుల కోసం టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండీ ఫయాజ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడలొ వరదలతో చాలా మంది ప్రజలు నిరుపేదలుగా మిగిలారని, వారికోసం తనవంతు సహాయార్థం రూ.10 వేలను అందజేస్తున్నట్లు రైతు వెల్లడించారు. అనంతరం ఎన్ఎండీ ఫయాజ్ రైతును ప్రత్యేకంగా అభినందించారు.

నేటి నుంచి పల్లె పండుగ సమావేశాలు

విశాలాంధ్ర - వెలుగోడు : మండలంలో నేటి నుంచి పల్లె పండుగ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి తెలిపారు. 14న మాధవలను గ్రామం, 15న రేగడ గూడూరు గ్రామం, 16న బోయరేవుల, మోత్కూరు, గుంతకందాల వెలుగోడు గ్రామాల్లో, 17న వేల్పనూరు గ్రామం, 18న అబ్దుల్లాపురం గ్రామంలో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

నేర ప్రవృత్తికి స్వస్తి పలకండి : జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర - నంద్యాల : జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషను పరిధిలో నివసిస్తున్న హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తులను, సంబంధిత పోలీసు అధికారులు స్టేషన్‌కు పిలిచి, సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని జిల్లా ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా కౌన్సెలింగ్ ఇచ్చారు. ప్రస్తుతం జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు. నిరంతరం కదలికలపై నిఘా ఉంచడం జరుగుతుందని, పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న రిజిస్ట్రేషన్ శాఖ డిప్యూటీ కమిషనర్ కళ్యాణి

విశాలాంధ్ర -బనగానపల్లె: మండల పరిధిలోని నందవరం గ్రామంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారిని శనివారం నాడు విజయదశమి పండుగ రోజున రిజిస్ట్రేషన్ డిప్యూటీ కమిషనర్ కళ్యాణి దర్శించుకున్నారు. ఆలయ మాజీ చైర్మెన్ పిపీకుమార్ రెడ్డి, ఆలయ ఈవో కామేశ్వరమ్మ ఆధ్వర్యంలో కళ్యాణి చౌడేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. బోయ వెంగన్న, పీబీ మధు, మధుసూధన రావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

68వ నవయాన బౌద్ధ దమ్మ చక్ర పరివర్తన దినం

విశాలాంధ్ర - పాములపాడు : దమ్మా అశోక విజయదశమి పండుగ వేడుకలను మండలంలో ఘనంగా జరిగాయి. అశోక చక్రవర్తి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద అశోకుని చిత్రపటానికి ప్రజా సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా నాయకులు అబ్రహాం మాట్లాడుతూ 68వ నవ్యాన బౌద్ధ ధర్మ చక్ర పరివర్తన దినవం, దమ్మ దీక్ష అశోక విజయదశమి వేడుకల గురించి వివరించారు. వినాశకరమైన కళింగ యుద్ధం సుమారు 261 బిఫోర్ కామన్ ఎరా తర్వాత కొంతకాలానికి, అశోక చక్రవర్తి బౌద్ధాన్ని స్వీకరించడానికి దారితీసిన లోతైన పరివర్తనను అనుభవించాడన్నారు. మాల మహానాడు జిల్లా కార్యదర్శి కలబండి అంకన్న, బాలస్వామి, ప్రజాసంఘాల నాయకులు సేవా భారతి యూత్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు ఎస్.షర్ఫుద్దీన్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపుల వేలం, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు

విశాలాంధ్ర - నంద్యాల : 105 మద్యం షాపులకు సంబంధించి సోమవారం జరగనున్న వేలం పాట ప్రక్రియ పట్టణంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద సెంటినరీ హాల్ నందు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణాతెలిపారు. 105 మద్యం షాపులకు 2221 మంది ఔత్సాహికులు దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. లాటరీ పద్ధతి ద్వారా మద్యం షాపుల వేలాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. 9 మంది ఇన్స్పెక్టర్లు, 15 మంది ఎస్ఐలు, 44 మంది హెడ్ కానిస్టేబుళ్లు, 54 మంది పోలీస్ కానిస్టేబుళ్లు, 6 మంది ఉమెన్ కానిస్టేబుళ్లు, 3 హెూంగార్డులు మొత్తం 131 మంది పోలీసు అధికారులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, సోమవారం 14, అక్టోబరు 2024

రక్తసిక్తమైన బన్నీ ఉత్సవం

- 70 మందికి పగిలిన తలలు

- ఒళ్లు గగుర్పాటు పరచిన జైత్రయాత్ర

కర్రలను కట్టడి చేసేందుకు తీసుకున్న చర్యలు విఫలం

విశాలాంధ్ర, హెూళగుంద : మండలంలోని నేరనికి దేవరగట్టు మాల మల్లేశ్వరస్వామి బన్నీ ఉత్సవం ఈసారీ రక్తసిక్తమైంది. అధికారులు, పోలీసులు కర్రల సమరం కట్టడికి తీసుకున్న చర్యలు నీరుగారాయి. 800 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినా హింసాత్మక ఘటనను నిలువరించలేకపోయారు. బన్నీ ఉత్సవంలో 70 మంది తలలు పగిలి ఉత్సవ ప్రాంగణం రక్తసిక్తమైంది. 12వ తేదీ రాత్రి ఆదివారం నేరనికి, కొత్తపేట, నేరనికి తాండ గ్రామాల పెద్దల సమక్షంలో మాల మల్లేశ్వర స్వామికి వేద మంత్రోచ్ఛారణల మధ్య మాల సహిత మల్లేశ్వర స్వామి కళ్యాణోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం డీర్ ర్ ర్ ర్ గోపరాక్ అంటూ వందలాది మంది భక్తులు నినాదాలు చేస్తూ జైత్రయాత్రగా బయలుదేరారు. కర్రలు కరాళనృత్యం చేశాయి. పాదాల కట్టమీదుగా రాక్షస పడకు చేరుకుని గురవయ్య రక్తాన్ని దానంగా ఇచ్చారు. అలాగే శమీ వృక్షకు చేరుకుని శమీ పూజ (బన్నీ) ఘనంగా నిర్వహించారు. బన్నీ ఉత్సవానికి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర నుండి వేలాది మంది ప్రజలు భారీ సంఖ్యలో తరలిరావడంతో దేవరగట్టు కిటకిటలాడింది. మంటపాలు, రాతి గుండు పైన, ఆలయాలు, చత్రాలపై రాత్రంతా కూర్చుని ఉత్సవాన్ని తిలకించారు. దేవరగట్టులో భారీ స్థాయిలో విద్యుత్ దీపాలు, వందలాది సీసీ కెమెరాలు బిగించారు. ఆదివారం స్థానిక ఎదురు బసవన్న గుడి మీద పూజారి గిరి మల్లయ్య స్వామి భవిష్యవాణి (దైవవాణి) వినిపించారు. బన్నీ ఉత్సవంలో కర్రల సమరంలో వందలాది మందికి తీవ్రగాయాలయ్యాయి. తీవ్రగాయాలైన వారికి పసుపు బండరార్చన భక్తులు పూశారు. క్యాంప్ ఆఫీసర్ డాక్టర్ రఘురాం రెడ్డి ఆధ్వర్యంలో తీవ్రంగా గాయపడిన వారికి వైద్య చికిత్స అందించారు. 15 మందిని ఆత్యవసర వైద్య చికిత్స కోసం ఆలూరు, ఆదోని ఆసుపత్రికి తరలించారు. బన్నీ ఉత్సవం ప్రశాంతంగా జరగడానికి సబ్ కలెక్టర్ మంత్రి మౌర్య భరద్వాజ్, జేసీ నవ్య అధికారులతో అన్ని ఏర్పాట్లు చేశారు. ఎస్పీ బిందు మాధవ్ రాత్రి దేవరగట్టుకు చేరుకొని పోలీస్ సిబ్బందికి తగిన సలహా సూచనలు ఇచ్చారు. కర్రలు తగ్గించడానికి శాయశక్తులా కృషి చేశారు. రాత్రంతా డ్రోన్ కెమెరా నిఘాలో బన్నీ ఉత్సవం జరిగింది. గిరిపై వెలసిన మాల మల్లేశ్వర స్వామి ఆలయాన్ని ఆలయ నిర్వాహకులు రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. సబ్ కలెక్టర్ మంత్రి మౌర్య భారద్వాజ్, డీఎస్పీ వెంకట్రామయ్య, సీఐ శ్రీనివాస్ నాయక్, ఎస్సై బాల నరసింహులు, జిల్లా టిడిపి అధ్యక్షుడు తిక్కారెడ్డి, ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి బీవీరభద్ర గౌడ ఉత్సవాన్ని తిలకించారు. గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, వారి సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు, గుమ్మనూరు నారాయణ స్వామి, ఎమ్మెల్యే బి.విరుపాక్షి మాల మల్లేశ్వర స్వామి దర్శించుకున్నారు. ఎమ్మెల్యే జయరాంకు గ్రామ పెద్దలు శాలువా కప్పి సత్కరించారు. బన్నీ ఉత్సవంలో కర్రలశాతాన్ని తగ్గించామని, రక్త గాయాలు కూడా తక్కువ మందికి అయ్యాయని అందరి సహకారంతో బన్నీ ఉత్సవం విజయవంతంగా ముగిసిందని ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు. బన్నీ ఉత్సవంలో భారీ సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ట్రాఫిక్ అంతరాయం కలిగింది. బన్నీ ఉత్సవ చిత్రీకరణ కోసం వెళ్లిన విలేకరులను ఆస్పత్రిలో వెళ్లకుండా ఎస్ఐ చంద్ర అడ్డుకున్నారు. విలేకరులు, పోలీసుల మధ్య వాగ్వివాదం జరిగింది,

రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలి

- రాష్ట్ర మంత్రి టి.జి. భరత్
- వైభవంగా దుర్గామాత విగ్రహాల నిమజ్జనం

విశాలాంధ్ర. బ్యూరో కర్నూలు: రాష్ట్రంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండేలా చూడాలని ఆ దుర్గామాతను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ వేడుకున్నారు. ఆదివారం సంకల్ బాగ్ వద్ద గంగా మాత విగ్రహానికి, దుర్గమాత విగ్రహానికి పూజలు నిర్వహించి రావణ దహనం గావించి, అనంతరం నిమజ్జనాన్ని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి. భరత్, మాజీ రాష్ట్ర సభసభ్యులు టిజి వెంకటేష్ ప్రారంభించారు. మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాతకు 9.రోజుల పాటు భక్తిశ్రద్దలతో పూజలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు. 11వ రోజు నగరంలో దుర్గామాతల నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. టీజీవి గ్రూపు ద్వారా దాదాపు రూ.5 లక్షలతో 47 మట్టి దుర్గామాత విగ్రహాలను ఏర్పాటు చేసిందని, ఇదేవిధంగా గణేష్ ఉత్సవాలను కూడా వచ్చే సంవత్సరం మట్టి విగ్రహాలతోని నిర్వహించు కోవాలని కోరారు. ఇలా చేయడం కొరకు విశ్వహిందూ పరిషత్ వారు, ఆర్ఎస్ఎస్,భక్తులు అందరు సహకరించి మట్టి విగ్రహాలు వాడడంలో కర్నూలు రాష్ట్రంలో నంబర్వన్‌గా ఉండేలా చూడాలన్నారు. 22 సంవత్సరాల నుంచి దుర్గామాతల నిమర్జనాలు రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా మన కర్నూలులో నిర్వహించుకుంటున్నామన్నారు. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ దుర్గామాత నిమజ్జన ఉత్సవాలు ఈ సంవత్సరం కంటే వచ్చే సంవత్సరం ఇంకా ఘనంగా జరిగేలా జరుపుకోవాలని. కర్నూల్ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా ఆ దుర్గామాత ప్రజలను ఆశీర్వదించిందని అన్నారు.

పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి మాట్లాడుతూ నెల క్రిందట గణేష్ నిమజ్జనాన్ని కూడా అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నామని, అదే రీతిలో ఈరోజు దుర్గామాత నిమజ్జనాన్ని కూడా నిర్వహించుకుంటున్నామని అన్నారు. కర్నూల్ నగరం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని దుర్గామాతను వేడుకున్నారు

రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ దుర్గాదేవి మహిషాసురుని సంహరించిన సందర్భాన్ని పురస్కరించుకుని దసరా పర్వదినాన్ని నిర్వహిస్తామని వివరించారు. అలాగే రామాయణంలో శ్రీరామచంద్రుడు రావణ సంహారం చేశారని , మహాభారతంలో పాండవులు తమ ఆయుధాలను జమ్మి చెట్టుపై పెట్టారని, వీటన్నిటినీ పరిశీలిస్తే దేవతలు దుష్టశక్తులను సంహరించేందుకు వచ్చినట్లు తెలుస్తుందన్నారు. ఇకపోతే ఓటు అనేది ప్రజల చేతిలో ఆయుధమని, ప్రజలు కులాలు మతాల పిచ్చిలో కాకుండా ప్రజలకు మంచి చేసే వారిని గుర్తించి ఎన్నుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మన సంస్కృతి, ధర్మాలను కాపాడుకోవాలని కోరారు.

నగర మేయర్ రామయ్య మాట్లాడుతూ కర్నూలు జిల్లాకు మంచి పేరు వచ్చే విధంగా గత 22 సంవత్సరాల కిందట టీజీవి గ్రూపు ద్వారా ప్రారంభించిన దుర్గామాత నిమజ్జనాలను నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నారని అన్నారు. జిల్లాలో రైతులకు ఆశాజనకంగా మంచి వర్షాలు పడి పాడిపంటలతో తులతూగాలని ఆ దుర్గామాతని కోరుకుంటున్నానని అన్నారు. టీజీవి కళాక్షేత్రం వారి ద్వారా భక్తులను ఆకర్షించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జ్ఞాపికలు అందజేశారు

ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నంది రెడ్డి సాయి రెడ్డి, కర్నూల్ నగర డి.ఎస్.పి బాబు ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీ చెన్నకేశవస్వామి కళ్యాణోత్సవం

విశాలాంధ్ర, కోడుమూరు : విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం స్థానిక మాలవీదిలో వెలసిన చెన్నకేశవ స్వామి ఆలయంలో హరిహర క్షేత్ర లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన సేవకుడు ఎద్దుల మహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సహిత శ్రీ లక్ష్మిచెన్నకేశవస్వామి కళ్యాణాన్ని వేదమంత్రోచ్ఛారణల మధ్య ఎంతో వైభవంగా నిర్వహించారు. కళ్యాణ వధూవరులు శ్రీదేవి, భూదేవి,చెన్నకేశవస్వామి వార్ల తరఫున వరలక్ష్మి, విష్ణుదాసు, భాగ్యమ్మ వెంకటేష్,లలిత, రామకృష్ణల దంపతులు పెళ్లి పెద్దలుగా కళ్యాణోత్సవంలో కూర్చొని తాళి,తలంబ్రాలు తంతు జరిపించారు. కళ్యాణ మహోత్సవం తిలకించేందుకు పట్టణంలోని ఆయా వీధుల్లోని ప్రజలంతా పెద్దఎత్తున తరలివచ్చారు. కాయకర్పూరాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కళ్యాణం అనంతరం శ్రీదేవి, భూదేవి సహిత శ్రీ

లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఉత్సవ విగ్రహాలకు పల్లకీ సేవ చేశారు. అనంతరం భక్తులందరికీ అన్నప్రసాద వితరణ నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన కళ్యాణ మహోత్సవ సందర్భంగా శనివారం విజయదశమి పర్వదినాన్ని

పురస్కరించుకొని సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఆశీనులను చేసి గ్రామోత్సవాన్ని జరిపించారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ యూత్ సభ్యులు, కాలనీ పెద్దలు బండారు రంగముని,ఆర్టీసీ కేశవస్వామి, ఆర్టీసీ బీముడు, కే.దాన్ మద్దిలేటి, తిక్కన్న, పెద్ద వెంకటేష్, చిన్న వెంకటేష్, మునిస్వామి, కొళాయిల రామకృష్ణ పాల్గొన్నారు.

ఉత్సవాల్లో తప్పిన పెను ప్రమాదం



విశాలాంధ్ర, ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు మండలం కందనాతి గ్రామం కందనాతి చెన్నకేశవ స్వామి ఉత్సవంలో ఆదివారం అపశృతి చోటు చేసుకుంది. కొండపైకి ఉత్సవ మూర్తిని తీసుకు వెళ్తున్న సమయంలో రథం అదుపుతప్పి పక్కనే ఉన్న హై టెన్షన్ విద్యుత్తు వైర్లు పైకి జరిగింది. ఈ సంఘటనలో ఆరుగురికి గాయాలయ్యాయి. ఆ సమయంలో కరెంట్ లేకపోవడంతో భారీ ప్రమాదం తప్పింది.

గోవిందమ్మకు మద్దతుగా కొనసాగిన దీక్ష

విశాలాంధ్ర, ఎమ్మిగనూరు : గోవిందమ్మకు పూర్తిగా న్యాయం చేయాలంటూ పదో రోజు కల్లుకుంట గ్రామస్తులు రిషి, రాజు, చిన్న రాజు నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కదిరికోట బతుకమ్మ నిరసన దీక్షలో కూర్చున్నారు. దళిత సంఘం నాయకులు మాట్లాడుతూ.. మానవ సమాజం సిగ్గుతో తలదించుకునే ఘటన పెద్దకడబూరు మండలం, కల్లుకుంట గ్రామంలో జరగడం బాధాకరం అన్నారు. తక్షణమే గోవిందమ్మ డిమాండ్ చేసినట్లుగా అసలైన నిందితులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి బిఎన్ఎస్ 109, 354 (బి), ఎస్సీ ఎస్టీ పిఓఎ 3(2 సెక్షన్లు యాడ్ చేసి రిమాండ్‌కు తరలించాలని అన్నారు. అలాగే గోవింద కుటుంబానికి ప్రాణ రక్షణ, ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల నరసన్న, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధికార ప్రతినిధి సి.రంగయ్య, ఏపీజేఫ్ ఆదోని డివిజన్ కార్యదర్శి నరసప్ప నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షుడు సుమాల చార్లెష్ మాట్లాడుతూ మూడు రోజుల క్రితం దీక్ష శిబిరంలో గోవిందమ్మ స్పృహ తప్పి పడిపోగా పోలీసులు ఎమ్మార్వో మెరుగైన వైద్యం కోసం కర్నూలు హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ నిన్న డిశ్చార్జ్ అయ్యిందన్నారు. రెండు రోజులు విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు సూచించారన్నారు. ఆమెకు మద్దతుగా ప్రజాసంఘాలు, జేఏసీ కన్వీనర్, కో కన్వీనర్లు జేఏసీ సభ్యులు ఆమెకు న్యాయం జరిగేంతవరకు ఈ దీక్షను కొనసాగిస్తామని చెప్పారు. కార్యక్రమంలో నాగరాజు, విజయ్, ఆశీర్వాదం పాల్గొన్నారు.

నేటి నుండి గ్రామాల్లో పల్లె పండుగ

విశాలాంధ్ర-పెద్దకడబూరు : మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం నుండి పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ జయరాముడు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ నాయకులు, ఆయా శాఖల అధికారులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలకు భూమిపూజ చేయనున్నట్లు తెలిపారు. మండలంలో పల్లె పండుగ కార్యక్రమం షెడ్యూల్.. ఈనెల 14న కంబళదిన్నె, జాలవాడి, 15న చిన్నతుంళం, నాగలాపురం, బసలదొడ్డి, 16న హనుమాపురం, గంగులపాడు, పెద్దకడబూరు, 17న నౌలేకల్, ముచ్చిగిరి, కల్లుకుంట, 18న తారాపురం, చిన్నకడబూరు, మేకడోణ, 19న గవిగట్టు, బాపులదొడ్డి, 20న దొడ్డిమేకల, హెచ్ మురవణి, కంబదహాల్ గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమం జరుగుతుందని వెల్లడించారు.

మద్దికెర మండలంలో..

విశాలాంధ్ర, మద్దికెర మండలంలోని వివిధ గ్రామాల్లో నేడు సోమవారం 14 నుండి 19 వరకు పల్లె పండుగ, పంచాయితీ వార్షికోత్సవాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సివి కొండయ్య తెలిపారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు చేపడుతామని తెలిపారు. 14న బసినేపల్లి, 15 న బొమ్మనపల్లి,16న ఎడవలి, 17న బురుజుల, 18న హంప, 19న పెరవలి, అగ్రహారం, మద్దికెర కేంద్రంలో పల్లె పండుగ ఉంటుందన్నారు.

దేవరగట్టు ఆలయ అభివృద్ధికి కృషి

మాట్లాడుతున్న వీరభద్ర గౌడ

విశాలాంధ్ర, హెూళగుంద: దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి వీరభద్ర గౌడ్ అన్నారు. దేవరగట్టులో ఆదివారం అయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి ప్రధానంగా దేవరగట్టుకు బిటి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని అన్నారు. అలాగే భక్తులు, అధికారులు, మీడియాకు వసతి పక్కా భవనం లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారని పక్కా భవనాల నిర్మాణానికి శ్రద్ధ వహిస్తానని మాజీ మాల మల్లేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ తన తండ్రి దివంగత బి ముద్ద బసవన్న గౌడ్ ఆలయ అభివృద్ధికి ఎంతో కష్టపడ్డారని భక్తులు దాతల సహకారంతో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారని కొనియాడారు. బన్నీ ఉత్సవం అశేష జనవాహిని మధ్య ప్రశాంతంగా జరిగిందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం వల్ల కొందరికి దెబ్బలు తగిలాయని వారికి వెంటనే వైద్య చికిత్స అందించాలని వైద్యాధికారులను ఆదేశించామన్నారు. బన్నీ ఉత్సవానికి సహకరించిన ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, ప్రజలకు, భక్తులను అభినందించారు దేవరగట్టులో జింకల పార్కు తో పాటు పర్యాటక రంగంగ తయారుచేసి నిరుద్యోగ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని అన్నారు

దేశ ప్రజలు సుభిక్షంగా ఉంటారు

- వర్షాలు సమృద్ధిగా కురుస్తాయి
- గిరి మల్లయ్య స్వామి ఆదివారం దైవవాణి

విశాలాంధ్ర-హెూళగుంద : దేశ ప్రజలకు పార్వతీదేవి మల్లెపూలను చెల్లిందని పూజారి గిరి మల్లయ్య స్వామి ఆదివారం దైవవానిని తెలిపారు. దేశ ప్రజలు సుభిక్షంగా, ఆయురారోగ్యంతో ఎంతో సుఖంగా ఉంటారని తెల్ల పంటలకు అధిక ధరలు పలుకుతాయని స్పష్టం చేశారు. ప్రజలు ఎల్లప్పుడూ ధ్యాన చిత్తంగా ఉండాలని పార్వతీదేవి ఏట గడ్డకు నిలిచి తిరిగి మళ్లీ వస్తుందన్నారు. అంటే ఈ ఏడు వర్షాలు అధికంగా కురుస్తాయని, అలాగే వరదలు, తుఫాన్లు, అల్ప ద్రోనీలు ఎక్కువ సంభవిస్తాయని అర్థం. క్వింటాల్ పత్తి రూ.7300లకు అమ్ముడు అవుతుందని ధరలు హెచ్చుతగ్గలుగా మారుతాయని అనడంతో రైతులు దేశ భవిష్యత్తు, వ్యాపార వాణిజ్య, పాడిపంటలు, ఆరోగ్యం, వర్షాలు గురించి బేరేజు వేసుకున్నారు దైవ వాని సమాచారాన్ని ఫోన్లో ద్వారా, పావురముల ద్వారా బంధుమిత్రులకు చేరవేశారు. పూజారి గిరిమల్లయ్య స్వామికి భక్తులు భక్తిశ్రద్ధలతో నమస్కరించారు.

చిన్ననాటి మిత్రుని కుటుంబానికి చేయూత

- రూ.50 వేల నగదును అందించిన మిత్రులు

విశాలాంధ్ర-గోనెగండ్ల : కలిసి చదువుకున్న మిత్రుడు చిన్న వయసులోనే అకాల మరణం చెంది తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో 2000 బ్యాచ్‌కు చెందిన తోటి స్నేహితులు వారి కుటుంబానికి అండగా మేమున్నామంటూ ముందుకొచ్చారు. మిత్రుడి భార్య ముగ్గురు పిల్లలకు కొండంత భరోసా కల్పించారు. గోనెగండ్ల మండల పరిధిలోని పెద్దమర్రి వీడు, గ్రామానికి చెందిన బుక్ కిపర్, కటికె నబీ రసూల్ 40 సంవత్సరాలు అకస్మాత్తుగా గుండెపోటుకు గురై మృతి చెందాడు, స్నేహితుని మృతి తరువాత కుటుంబంలో కూతురు వివాహం ఉందని తెలుసుకున్న మిత్రులు వారికి అండగా నిలబడేందుకు వివాహ ఖర్చుల కోసం రూ.50 వేల నగదును సమకూర్చి అందించారు, అదేవిధంగానే మిగిలిన ఇద్దరు పిల్లల చదువు విషయంలో ఎలాంటి ఆందోళన అవసరం లేదని, వారి చదువుకు కావాల్సిన, సహకారం అందించడానికి ,ఎప్పుడు ముందుంటామని తెలిపారు, చనిపోయిన మిత్రుని కుటుంబం ఎలాంటి ఇబ్బందుల్లో ఉన్నా స్పందిస్తామని వారి కుటుంబంలో ధైర్యం నింపారు, ఈ కార్యక్రమంలో 2000 సంవత్సరం బ్యాచ్ మిత్రులు షేక్షావలి, గానిగ బాషా, జిక్రియా, ఖాసిం సాహెబ్, కృష్ణ, రంగస్వామి, విరేష్, రంగన్న,జనార్ధన్, రామకృష్ణ, రసూల్, పాల్గొన్నారు.

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

అధికారులు అన్ని రకాల జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు

డివిజన్, మండల స్థాయిలో కూడా కంట్రోల్ రూమ్స్

కలెక్టర్ పి.రంజిత్ బాష

విశాలాంధ్ర. బ్యూరో కర్నూలు : ఈ నెల 13వ తేది నుండి 16వ తేది వరకు జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఆదివారం భారీ వర్షాల సూచన నేపథ్యంలో కలెక్టర్ సబ్ కలెక్టర్, ఆర్డీవోలు, తహసీల్దార్లు,మండల స్పెషల్ ఆఫీసర్లు తదితరులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఈ నెల 13 నుంచి 16వ తేది వరకు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని రకాల జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలలో నివసించే ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, ఏ సమస్య ఉన్నా 08518-277305 నెంబర్‌కు ఫోన్ చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండల, డివిజన్ స్థాయిలో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు ఆయా మండల, డివిజన్ కేంద్రాల్లో అందుబాటులో ఉండి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో ఉన్న మట్టి మిద్దెలు, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాల భవనాలపై ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు .అవసరమైతే ప్రజలకు అందచేయడానికి నిత్యావసర వస్తువులను కూడా సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు.. భారీ వర్షాలు కురిస్తే, లోతట్టు ప్రాంతాల వారిని తరలించడానికి వీలుగా భవనాలను గుర్తించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ప్రొఫెసర్ సాయిబాబా మృతికి సంతాపం

విశాలాంధ్ర, కర్నూలు : అణగారిన వర్గాల కోసం మానవ హక్కులను కాపాడటం కోసం రాజ్యహింసను వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వం నియంత్ర నిరంకుశ పాలన వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేసిన ప్రొఫెసర్ సాయిబాబా మృతికి చేతి వృత్తి దారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులు ఒక ప్రకటనలో సంతాపాన్ని తెలియ జేశారు. తన పోరాటంలో రాజ్యాహింసకు గురై సుదీర్ఘ కాలం కేంద్ర ప్రభుత్వ అమానుష నిర్బంధానికి గురై అత్యున్నత న్యాయ స్థానం ఇచ్చిన తీర్పు వల్ల ఇటీవలే విడుదల అయి అనారోగ్యంతో భాధ పడుతున్న సాయి బాబా తన అనారోగ్యాన్ని, అంగవైకల్యాన్ని కూడా లెక్క చేయకుండా చేసిన పోరాటం ప్రజా హక్కుల ఉద్యమానికే స్ఫూర్తి నిచ్చింది. ఆయన మరణం ప్రజా స్వామ్యం, మానవ హక్కుల, రాజ్యాంగం కోసం పోరాడుతున్న ఉద్యమానికి తీరని లోటు. ఆయన మృతికి చేతి వృత్తి దారుల సమాఖ్య తరుపున సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని కె.రామాంజనేయులు ఒక ప్రకటన లో తెలిపారు..

ప్రజాస్వామ్యవాదులకు తీరనిలోటు

విశాలాంధ్ర, కర్నూలు : ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ సాయిబాబా అనారోగ్యంతో మృతి చెందడం అణగారిన వర్గాల ప్రజలకు, ప్రజాస్వామిక వాదులకు ప్రజలకు తీరని లోటని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య ఒక ప్రకటనలో ప్రగాఢ సంతాపాన్ని ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ప్రొఫెసర్ సాయిబాబా కు నక్సలైట్లతో సంబంధాలు ఉన్నాయని ఆరోపణపై 9 సంవత్సరాల కాలం పాటు బాంబే జైల్లో నిర్బంధించారని జైల్లో నే ఆరోగ్యం దెబ్బతిన్నదని పెరోల్ ఇవ్వకుండా మానసికంగా కేంద్ర ప్రభుత్వం హింసించిందని, దుర్మార్గంగా వ్యవహరించిందన్నారు. పౌర హక్కులను ప్రశ్నించే గొంతులపై దాడి కొనసాగిస్తున్నదన్నారు., ఇటీవల కాలంలోనే సాయిబాబా నిర్దోషి అని కోర్టు తీర్పు ఇచ్చిందని,కేసు కొట్టేసిన తర్వాత హైదరాబాదు ఆసుపత్రిలో అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని పేర్కొన్నారు.

ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

విశాలాంధ్ర, ఎమ్మిగనూరు : మానవ హక్కుల నేత, ప్రముఖ రచయిత, ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ జి.ఎన్ సాయిబాబా నిన్నటి రోజున హైదరాబాదులో కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగిందని, ఆయన మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ సాయిబాబాకు మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయనే నెపంతో 90% అంగవైకల్యం ఉన్న ప్రొఫెసర్ సాయిబాబాను 10 ఏళ్ల పాటు జైలు అండా సెల్‌లో ఉంచి తన ఆరోగ్య సమస్యలను పట్టించుకోకుండా ఎన్నో చిత్రహింసలకు గురిచేసి, మానసికంగా వేధించారన్నారు. కనీసం తన తల్లి చనిపోతే కడచూపు చూడనివ్వలేదని అన్నారు. ఈ దేశంలో పీడిత ప్రజల గొంతై మాట్లాడిన మేధావులను చిత్రహింసలకు గురి చేయడం పరిపాటిగా మారిందని అన్నారు. గతంలో ఆదివాసి హక్కులనేత పాస్టర్ స్టాన్ స్వామి కి కూడా జైలులో బెయిల్ ఇవ్వకుండా ,సరైన వైద్యం అందించకుండా నిర్లక్ష్యం చేయడం వలన చనిపోయాడని గుర్తు చేశారు. ప్రొఫెసర్ సాయిబాబా పీడిత ప్రజల విముక్తి కోసం తన కళాన్ని, గలాన్ని వినియోగించి చనిపోయేంత వరకు పోరాడరన్నారు. ఖైదీల హక్కుల కోసం పోరాటం మొదలుకొని గ్రీన్ హంట్ కు వ్యతిరేకంగా మరియు దళిత,ఆదివాసి హక్కుల కోసం పోరాడిన మహనీయుడని కొనియాడారు. ప్రొఫెసర్ సాయిబాబా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అమలాపురంలో ఒక రైతు కుటుంబంలో జన్మించి ఢిల్లీ ప్రొఫెసర్ స్థాయికి ఎదిగి, ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. ఆయన మరణం ప్రజా ఉద్యమాలకి తీరని లోటని అన్నారు. ప్రొఫెసర్ సాయిబాబా మృతి పట్ల సిపిఐ తరఫున ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించి, వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ సాయిబాబా ఆశయా సాధనకు కృషి చేయడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.

ప్రొఫెసర్ సాయిబాబా ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి

విశాలాంధ్ర బ్యూరో కర్నూలు .. హైదరాబాద్‌లో శనివారం మరణించిన మానవ హక్కుల నేత ప్రొఫెసర్ సాయిబాబా సంతాప సభ ఆదివారం కర్నూల్‌లోని ప్రగతిశీల మహిళా సంఘం కార్యాలయంలో జరిగింది. విరసం బాధ్యులు పాణి అధ్యక్షత వహించిన ఈ సంతాప సభలో వివిధ సంఘాల బాధ్యులు పాల్గొని, ప్రొఫెసర్ సాయిబాబా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాణి మాట్లాడుతూ ప్రొఫెసర్ సాయిబాబా అరుదైన వ్యక్తిత్వం గల ప్రజా మేధావి యని, రాజ్యం క్రూరత్వానికి బలై గత పదేళ్ళ జైలు లో మగ్గిపోయారని, అయినా విడుదల అనంతరం ఏ మాత్రం భయపడకుండా ప్రజల పక్షం నిలబడి ప్రభుత్వ ఫాసిస్టు విధానాలను మరణించేటంత వరకు ప్రశ్నించారని, ఆయన ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అని పిలుపు నిచ్చారు. రైతుకూలీ సంఘం నాయకుడు సుంకన్న మాట్లాడుతూ, ప్రొఫెసర్ సాయిబాబా మరణం రాజ్యం చేసిన హత్య యని, పదేళ్ల జైలు నిర్బంధంలో కనీస వైద్య సహాయం అందించకుండా ఆయన మృతికి కారణమయ్యిందని, బుద్ధి జీవులు, ప్రజలు ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను ప్రశ్నించాలని పిలుపు నిచ్చారు.

రాయలసీమ విద్యావంతుల వేదిక కన్వీనర్ భాస్కర రెడ్డి మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం తన విధానాలను ప్రశ్నించే వారిని మావోయిస్టులుగా ముద్ర వేస్తూ, వేధింపులకు గురి చేస్తూవుందని, ప్రజల పక్షం వహించిన మేధావుల గొంతుకలు నొక్కివేస్తుందని, 90 శాతం అంగవైకల్యం కలిగిన ప్రొఫెసర్ సాయిబాబా మొక్కవోని ధైర్యంతో ప్రజల హక్కుల కొరకు పనిచేశారని తెలిపారు. కుల నిర్మూలనా పోరాట సమితి బాధ్యులు సుబ్బారాయుడు మాట్లాడుతూ, ప్రొఫెసర్ సాయిబాబా, దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలను సంఘటితం చేయడానికి కృషి చేశారని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించారని, ఫలితంగా ప్రభుత్వాలు, వ్యవస్థలు ఆయనపై కక్ష గట్టాయని, ఆయనది రాజ్యం చేసిన హత్య యని, నిరంతరం ప్రజల కొరకు పనిచేయ వలసిన అవసరం ఉందని పిలుపు నిచ్చారు. బుడగ జంగాల సంక్షేమ సంఘం నాయకులు తుర్పాటి మనోహర్ మాట్లాడుతూ నేడు ప్రభుత్వాలు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నాయని, ఖైదీలకు రాజ్యాంగపరంగా ఇవ్వవలసిన సౌకర్యాలను కల్పించడం లేదని, ప్రొఫెసర్ సాయిబాబా వికలాంగుడు అయినప్పటికీ జైలులో కనీస సౌకర్యాలను కల్పించలేక పోయారని, ఫలితంగా ప్రొఫెసర్ ఆరోగ్యం క్షీణించిందని ఆవేదన వ్యక్తం చేశారు.

పౌరహక్కుల సంఘం మాజీ అధ్యక్షుడు రాజాసాగర్, డిటిఎఫ్ బాధ్యులు రత్నం ఏసేపు, పోస్టల్ యూనియన్ నాయకులు మల్లేశ్వర రెడ్డి, లక్ష్మీకాంత్, ఈశ్వరయ్య, గోపాలరెడ్డి,నాగన్న గారలు పాల్గొని, నివాళులు అర్పించారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 14, అక్టోబరు 2024

బనగానపల్లిలో ఘనంగా దసరా వేడుకలు

కిక్కిరిసిన దేవాలయాలు

విశాలాంధ్ర– బనగానపల్లె: బనగానపల్లె సహా పరిసర గ్రామాల్లో శరన్నవరాత్రి దసరా వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. చివరి రోజైన విజయదశమి పర్వదినం సందర్భంగా ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. మండలంలో కాశీ విశాలాక్షి ప్రతిరూపమైన శ్రీ నందవరం చౌడేశ్వరిదేవి ఆలయానికి భక్తులు పోటెత్తారు. అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. సాయంత్రం ఆలయం ఎదురుగా ఉన్న శమీ వృక్షానికి ఆలయ పాలక యంత్రాంగం ఆద్వర్యంలో వేదమంత్రోచ్చరణాల మధ్య పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామస్తుల ఆయుధపూజ, శమీ వృక్షానికి పూజలు చేసారు. ఇక బనగానపల్లె పట్టణంలో వేకువజామునుంచే శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం, శ్రీ సుంకులమ్మ దేవాలయం, యాగంటిపల్లె శ్రీ శిరిడిసాయి ఆశ్రమంతో పాటు పలు రామాలయాలకు వెళ్లి ప్రజలు పూజలు చేసారు. పట్టణంలో ఈ ఏడాది గణేష్ విగ్రహాప్రతిష్ఠ తరహాలో పలు చోట్ల దుర్గాదేవి మండపాలు ఏర్పాటుచేసి ఘనంగా నవరాత్రి మహోత్సవాలు నిర్వహించారు. విజయదశమి రోజున సాయంత్రం విగ్రహాలను మేళతాళాల మధ్య డిజె సంగీత వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకవెళ్లి టంగుటూరు రహదారిలోని కైవ చెరువులో నిమజ్జనం చేశారు.

శ్రీగిరి మహేశ్వరి శక్తి పీఠంలో ..

విశాలాంధ్ర–పెనుకొండ: చంద్రగిరి గ్రామంలో వెలసిన శ్రీగిరి మహేశ్వరి శక్తి పీఠంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మహేశ్వరి అమ్మవారిని మహా రుద్రాభిషేకం, పుష్పాలంకరణ, మహా చండీ హెూమం, పూర్ణాహుతి, 108 మంది ముత్తైదువులకు వాయినాలు సమర్పణ చండీయాగ ప్రసాద వితరణ మహా మంగళహారతి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆఖరి ఘట్టానికి ఓం స్వామి సానిపల్లె ఆశ్రమం నుంచి ఈశ్వరయ్య స్వామి మౌనగిరి పీఠం, దత్త ఆనందగిరి స్వామి కోన, శంకర స్వామి బూదిలి, సహజానంద స్వామిపై పాలెం, శివయోగి స్వామి పెరేసంద్ర, ఆదినారాయణ స్వామి కొండపల్లి, తదితరులు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని భక్తాదులకు ప్రవచనాలను బోధించారు, అలాగే సాయంత్రంలో అమ్మవారిని వాయిద్య వైభవములతో గ్రామ ఉత్సవం అమ్మవారికి కోనేటిలో తెప్పోత్సవం నిమజ్జన కార్యక్రమం నిర్వహించామని శ్రీగిరి మహేశ్వరి శక్తిపీఠం అధ్యక్షులు దేవేంద్ర స్వామి తెలిపారు.

ఘనంగా 68వ నవయాన బౌద్ధ దమ్మ చక్రపరివర్తన దినోత్సవం

దమ్మ దీక్ష అశోక విజయదశమి వేడుకలు

విశాలాంధ్ర–పాములపాడు : దమ్మా అశోక విజయదశమి పండుగ వేడుకలను పురస్కరించుకొని అశోక చక్రవర్తి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద అశోకుని చిత్రపటానికి ప్రజా సంఘాల నాయకుల తో కలిసి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా నాయకులు అబ్రహం మాట్లాడుతూ 68వ నవ్యాన బౌద్ధ ధర్మ చక్ర పరివర్తన దినము దమ్మ దీక్ష అశోక విజయదశమి వేడుకల గురించి మాట్లాడుతూ

వినాశకరమైన కళింగ యుద్ధం సుమారు 261 బిఫోర్ కామన్ ఎరా (బి.సి.ఇ) తర్వాత కొంతకాలానికి, అశోక చక్రవర్తి బౌద్ధాన్ని స్వీకరించడానికి దారితీసిన లోతైన పరివర్తనను అనుభవించాడన్నారు. కళింగ యుద్ధం తర్వాత అశోకుని బౌద్ధమతంలోకి అధికారికంగా ప్రారంభించడం (262-261) బిసిఇ సమయంలో జరిగిందన్నారు. ప్రత్యేకించి అశోక్ సామ్రాట్ వేలాది మంది మరణించి, ప్రాణాలతో బయటపడిన వారితో యుద్ధం యొక్క పరిణామాలను చూసినప్పుడు, ఈ యుద్ధం వలన, దాని అపారమైన రక్తపాతం, ప్రాణనష్టంతో, అశోకుడిని తీవ్రంగా ప్రభావితం చేసిందన్నారు.అశోకుని బౌద్ధమత ఆలింగనం, కళింగ యుద్ధం అనంతర పరిణామాలు, యుద్ధం ఘోరాలను చూసిన తర్వాత, అశోకుడు తీవ్ర పశ్చాత్తాపంతో చాలా బాధపడడం జరిగిందన్నారు. హింస దుఃఖం, అపరాధం అతన్ని మరింత శాంతియుతమైన, దయతో కూడిన జీవన విధానాన్ని కోరుకునేలా చేసింది. ది గ్రేట్ అశోక్ సామ్రాట్ భార్య విదిశాదేవి ద్వారా బౌద్ధం గూర్చి తెలుసుకోనడం వలన అశోకుడి పరివర్తన జరిగిందని, ఈ మార్పుకి భార్య విదిశాదేవి, కుమార్తె సంఘమిత్ర, కుమారుడు మహేంద్రుడే కారణం అన్నారు.బౌద్ధ గురువుల ప్రభావం అశోకుడు బౌద్ధ సన్యాసులచే మిక్కిలి ప్రభావితమయ్యాడన్నారు. మొగలిపుట్ట టిస్సా, ప్రముఖ బౌద్ధ సన్యాసి, పండితుడు, బౌద్ధంలోని అహింస వంటి ప్రధాన సూత్రాలైన కరుణ, నైతిక పాలనను అర్థం చేసుకోవడంలో అతనికి మార్గనిర్దేశం చేశాడన్నారు. యుద్ధ విరమణ విజయోత్సవాలు ఘనంగా జరపాలని సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. ఆయుధాల పూజకు దేశం అంతటా సిద్ధమైందని. వాస్తవంగా ఆయుధపూజ బౌద్ధాన్నిధి. ఆయుధాలు వాడకూడదని అశోక సామ్రాట్ నిర్ణయించుకుంటే, సనాతన ధర్మం ఈ ఆయుధ పూజను ఇతరులను చంపటానికి వాడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోజు ఆశ్వయుజ శుద్ధ అష్టమి. బౌద్ధులకు ఉపవాసదినం, అశోకుడు తన బిడ్డలతో ఆ రోజు బౌద్ధ దీక్ష తీసుకున్నాడన్నారు. ఆ మరుసటి రోజున తన కారాగారాల్లో ఉన్న యుద్ధ ఖైదీలందర్నీ విడుదల చేశాడు. ఉరిశిక్షలను రద్దు చేసి, ప్రపంచ చరిత్రను తిరగరాశాడన్నారు. ప్రతి యుద్ధ ఖైదీకి రెండున్నర ఎకరాల భూమిని హక్కుపత్రాలతో అందించాడన్నారు. నవమి తర్వాతిరోజు దశమి. ఆ రోజుని శాంతి దశమిగా ప్రకటించాడు. ఆయుధాల్ని కట్టకట్టి మూలన పెట్టండి అని, కత్తికి బదులు పంచశీల పతాకం ఎత్తండి అని ప్రకటించాడు. దేశమంతా ధమ్మ విజయోత్సవాలు జరిగాయన్నారు.261 బిసిఇ కళింగ యుద్ధం తర్వాత అతని పరివర్తనకు నాంది పలికిందని, విస్తృతంగా అంగీకరించబడిందన్నారు. బౌద్ధమతం వైపు అతని మార్పు క్రమంగా పెరిగిందన్నారు. యుద్ధం జరిగిన ఒక సంవత్సరం తర్వాత అధికారికంగా మారే అవకాశం ఉందన్నారు. అహింస మరియు నైతిక పాలన ఒక సామ్రాజ్యాన్ని ఎంత లోతుగా పునర్నిర్మించగలదో చెప్పడానికి ఈ మార్పిడి తర్వాత అతని పాలన చారిత్రక చిహ్నంగా నిలుస్తుంది.

అశోక విజయదశమి నాటి నుండి, నేనుగాని, నా వారసులు గానీ యుద్ధాలు చేయరు. కరుణ, శాంతి, మానవీయతలే మా మార్గం" అని ప్రకటించాడు అశోకుడు. ఆ సంవత్సరం అంటే క్రీ.శ. 262 నుండి మౌర్యవంశంలో ఆఖరి రాజూ వరకు భారతదేశమంతటా అశోక విజయ దశమినాడునే అహింసోత్సవాలు జరిగాయన్నారు. మౌర్య సామ్రాజ్యం యొక్క చివరి పాలకుడైన బృహద్రథుడు 185 బిసిఇలో అతని సైన్యాధ్యక్షుడు పుష్యమిత్ర శుంగచే హత్య చేయబడ్డాడు. అది కూడా సరిగ్గా విజయదశమి రోజునే జరిగిందన్నారు.

ఆ తర్వాత బౌద్ధపతనంతో ఆ అహింసోత్సవాలు కనుమరుగయ్యాయి. ఆధునిక భారతదేశ చరిత్రలో ఈ దేశంలో అసలు సిసలైన మైనార్టీ బ్రాహ్మణులు, 1925వ సంవత్సరం అక్టోబర్ విజయదశమి రోజునే నాగపూర్ లో ఆర్ఎస్ఎస్ కార్యాలయాన్ని స్థాపించారన్నారు. నాగపూర్ భారతదేశానికి ప్రధాన కేంద్ర బిందువు కనుకనే సనాతన ధర్మాన్ని ఎదుర్కొనడానికి బోధిసత్వ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మరలా ఆ దమ్మ దీక్ష ఉత్సవాన్ని 1956 (అక్టోబర్-14)న విజయదశమి రోజున డా.బి.ఆర్.అంబేద్కర్ నాగపూర్లో ప్రారంభించాడు.

ఆ రోజున పది లక్షల మందితో తానూ బౌద్ధ దమ్మదీక్ష తీసుకొని తన అనూయులతో 22లు ప్రతిజ్ఞలు చేయించారన్నారు. అలా తిరిగి భారత దేశంలో దమ్మ అశోక విజయ దశమి చరిత్ర పునః ప్రారంభమైందన్నారు. 1956 నుండి ప్రపంచవ్యాప్తంగా ఉన్న బౌద్ధులు లక్షలాదిమంది అశోక్ విజయదశమిన నాగపూర్ చేరుకొని, బాబాసాహెబ్ ను గుర్తు చేసుకుంటూ, వారిచ్చిన 22 ప్రతిజ్ఞలను దేశంలో మారుమోగేటట్లు చేస్తున్నారు. ఇప్పుడు ఆ సంఖ్య 50 లక్షలకు చేరిందన్నారు. దీనిని అడ్డుకున్నదానికే, సనాతన ధర్మం దీక్ష భూమిలో పార్కింగ్ ప్లేస్ కట్టడానికి ఉపక్రమించిన క్రమంలో దానిని భారతీయ బౌద్ధ మహాసభ, సమతా సైనిక్ దళ్ కార్యకర్తలు ఆందోళన చేశారన్నారు. ప్రభుత్వం అక్కడ పార్కింగ్ ప్లేస్ కట్టడాన్ని విరమించుకుంటామని ప్రకటన కూడా చేశారన్నారు. ఈ సందర్భంగా బాబాసాహెబ్ మనవడు ఆదరణీయులు డాక్టర్ భీమారావు యశ్వంత్ అంబేద్కర్, భారతీయ బౌద్ధ మహాసభ, సమతా సైనిక్ దళ్, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియాకు జాతీయ అధ్యక్షుడుగా ఉండి బాబాసాహెబ్ ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా కార్యదర్శి కలబండి.అంకన్న, బాలస్వామి, ప్రజాసంఘాల నాయకులు సేవా భారతి యూత్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ. అధ్యక్షులు ఎస్.షర్ఫుద్దీన్ అలీ, మరియు మాల మహానాడు, అంబెద్కర్ యూత్ దక్క శ్రీకాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉంది
రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి
గోరంట్ల మండలంలో రెండు పునరావాస కేంద్రాలు ఏర్పాటు
పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ పరపతి

విశాలాంధ్ర–గోరంట్ల : పట్టణం లోని గోరంట్ల తహశీల్దారు కార్యాలయం లో ఆదివారం రాబోవు తుఫాన్, అధిక వర్షాల నేపథ్యం లో అందరూ మండల స్థాయి అధికారులతో పుట్టపర్తి ఆర్ డి ఓ సువర్ణ పరపతి సమావేశం ఏర్పాటు చేశారు, అలాగే పంచాయతీరాజ్ శాఖ – అందరూ పంచాయతీ కార్యదర్శుల గ్రామ స్థాయిలో వారి సిబ్బంది తో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకోవడం, గ్రామ స్థాయి లో రోడ్లు మరియు రహదారులకు ఎటువంటి ఆటంకం కలగకుండా చర్యలు చేపట్టడం. విద్యుత్ లైన్ లు పరిశీలించి వాటిలో ఎక్కడైనా డ్యామేజ్ ఉంటే వాటిని గుర్తించి వెంటనే సరిచేయడం. త్రాగునీరు కలుషితం కాకుండా చూసుకోవటం. కలుషిత వ్యాదులు వ్యాపించ కుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు, వ్యవసాయ శాఖ – కోతకు వచ్చిన మొక్కజొన్న మరియు వేరుశెనగ పంటలకి నష్టం వాటిల్లకుంట చర్యలు తీసుకోవాలని తెలిపారు, నీటిపారుదల శాఖ – మండలం లో ని అన్ని చెరువులని తనకి చేసి ఏవైనా మరమ్మత్తులు ఉంటే సరిచేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ – మూడు నుంచి ఏడు రోజుల లోపు ప్రసవం అయ్యే గర్భవతుల వివరాలు సేకరించి, ఎప్పటికప్పుడు వారి ఆరోగ్యం పరిశీలించి వారికి ఏదైనా ఆరోగ్యకి ఇబ్బంది కలిగితే వెంటనే 108కి మరియు మెడికల్ ఆఫీసర్కి, కంట్రోల్ రూంకి తెలియజేయాలన్నారు.

ఈనెల 16 వరకు వర్షాలు భారీగా కురుస్తున్నందున ప్రజలకు గోరంట్ల పట్టణంలోని గుమ్మయ్య గారి పల్లి వద్దగల క్రెడ్స్ పాఠశాల మరియు బూదిలి వద్ద రెండు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామని ఏ సమస్య వచ్చినా స్థానిక తహసిల్దార్ దృష్టి తీసుకువచ్చి అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం తాహసిల్దార్ మారుతి తో మండల పరిస్థితులపై చర్చించారు. అలాగే చిత్రావతి పరివాహక ప్రాంతంతో పాటు ఇప్పటికే మరవపాదు తున్న పాలసముద్రం మల్లాపల్లి చెరువుల వద్ద ఇరిగేషన్ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

పంటలను జాగ్రత్త చేసుకోండి

వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్

విశాలాంధ్ర–శింగనమల : ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపిన విధంగా రాబోయే నాలుగు రోజులు అల్పపీడన ప్రభావంతో అనంతపురం జిల్లాలో భారీ వర్షాలు నమోదు అయ్యే అవకాశాలు ఉన్నందువలన కలెక్టర్ ఆదేశాల మేరకు వేరుశనగ వంట కోతలు వర్షాలు తగ్గేంత వరకు ఉంచాలని మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ తెలిపారు. పంట కోత జరిగి ఉంటే వర్షానికి తడవకుండా టార్పాలిన్ పట్టలతో ఎత్తయిన ప్రదేశంలో కప్పి ఉంచాలలన్నారు. పచ్చి కట్టే నూర్పిడి యంత్రాల ద్వారా పంట నూర్పిడి చేయాలని, వర్షానికి తడవకుండా పత్తి తీసివేయాలని, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకుని పంటలను కాపాడుకోవాలని కోరారు.

ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలి

రెవిన్యూ డివిజనల్ అధికారి ఆనంద్‌కుమార్

విశాలాంధ్ర–అగళి : బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనున్న నేపథ్యంలో 14,15,16 తేదీల్లో విస్తారంగా వర్షాలుంటాయని, ప్రభుత్వ హెచ్చరికల మేరకు జాగ్రత్తగా ఉండాలని పెనుకొండ రెవిన్యూ డివిజనల్ అధికారి ఆనంద్ కుమార్ సూచించారు. స్థానిక రెవిన్యూ కార్యాలయంలో ఆదివారం అధికారులతో కలిసి ముందస్తు చర్యలు చేపట్టడానికి దిశానిర్దేశం చేశారు. వాతావరణశాఖ. తుపాను వల్ల ముప్పు వాటిల్లకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. వర్షం పడే సమయంలో చెట్ల కింద ఎవరు ఉండరాదని, ఎక్కడైనా పంటలు నష్టం ప్రాణ నష్టం వాటిల్లితే వెంటనే కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలన్నారు. గ్రామాల్లో దండోర వేయించి ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. పాత పడ్డ మిద్దె ఇళ్ల లో నివాసం ఉంటున్నా వారిని సురక్షిత ప్రాంతంలో వుండేలా చూడాలన్నారు. అత్యవసర సేవలకు కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన ఫోన్ నెంబర్ 99488 08499 కు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుబ్బారావు, వీఆర్వోలు నాగరాజు, కుమారి, మంజుళా తదితరులు పాల్గొన్నారు.

ఉషశ్రీకి కృతజ్ఞతలు తెలిపిన వైసీపీ పట్టణ అధ్యక్ష, ఉపాధ్యక్షులు

విశాలాంధ్ర–సోమందేపల్లి: మండల కేంద్రంలోని జెడ్పిటిసి డిసి అశోక్ స్వగృహానికి వచ్చిన పెనుకొండ నియోజకవర్గ సమన్వయకర్త ఉషశ్రీ చరణ్ కు నూతనంగా ఎంపికైన సోమందేపల్లి మండల వైయస్సార్ పార్టీ టౌన్ అధ్యక్షులు గోవిందమ్మ గారి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు గట్టా మంజునాథ్, మాజీ సర్పంచ్ రమాకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఉషశ్రీ చరణ్ ను కలసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా మీద నమ్మకం ఉంచి మా కేటాయించిన ఈ పదవిని పదవిగా భావించక బాధ్యతగా భావిస్తూ మండలంలో వైయస్సార్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, మండలంలో వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి పనిచేసే పార్టీని విజయకేతనం వైపు నడిపేలా కృషి చేస్తామని, మాకు ఈ పదవులు రావడానికి కృషిచేసిన మండల నాయకులు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

పోట్టేల్ సినిమాను విజయవంతం చేయండి

– సినీ హీరో యువ చంద్ర కృష్ణ

విశాలాంధ్ర –నంద్యాల : నంద్యాలలో పోట్టేల్ సినిమా చిత్రబృందం సందడి చేసింది. ఈనెల 25వ తేదీ సినిమా విడుదల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలో భాగంగా రామకృష్ణారెడ్డి మినీ ఆడిటోరియం వద్ద సినిమా హీరో యువ చంద్రకృష్ణ పోట్టేల్ సినిమా విడుదల గురించి సినిమాలో ఉన్న సన్నివేశాల గురించి వివరించారు. ఈ సందర్భంగా హీరో యువచంద్ర కృష్ణ మాట్లాడుతూ సినిమా ప్రపంచ వ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతుందని, 25న తప్పక సినిమా థియేటర్లో చూడాలని కోరుతూ ఈ సినిమాలో ఉన్న సన్నివేశం ఒక పాపకు చదువుకు సంబంధించిన సన్నివేశాలపై కెమెరామెన్ చిత్ర దర్శకుడు అద్భుతంగా తెరకెక్కించారని పేర్కొన్నారు. ఆ పాప చదువు ఎలా కొనసాగిస్తుంది, ఎలా చదివిస్తాము, ఎన్ని పోరాటాలు వచ్చినా పోరాడుతూ ముందుకెళ్తూ చదివిస్తామా లేదా అన్నదే ఈ సినిమా యొక్క ఉద్దేశమన్నారు. పిల్లల చదువుల కోసం తల్లిదండ్రులు పడే కష్టం పోట్టేల్ సినిమాలో చూపించామని, అంతేకాక ఈ సినిమా చూసిన ప్రతి ఒక్కరికి కంటతడి వస్తుందన్నారు. ప్రేమతో పెంచుకున్న పొట్టేలు తప్పిపోవడంతో ఒకవైపు పాప చదువు కోసం, మరోవైపు పొట్టేలును వెతుకుతూ ఉన్న సన్నివేశాలు అద్భుతంగా చిత్రీకరించామని హీరో తెలిపారు. యువతకు కావాల్సిన అన్ని అంశాలను సినిమాలో దర్శకుడు సాహిత్ చక్కగా చిత్రీకరించారని హీరో తెలిపారు. నంద్యాల జిల్లా వాసులు, పట్టణ ప్రజలు, ప్రేక్షక దేవుళ్ళు మా సినిమా చూసి మమ్మల్ని ఆదరించాలన్నారు.

ఆవాసాల మధ్య పందుల సంచారం

- ఎక్కడపడితే అక్కడ పందుల గుంపు ప్రత్యక్షం
- హడలిపోతున్న గ్రామస్తులు

విశాలాంధ్ర–రుద్రవరం: మండల కేంద్రంలో నివాసాల మధ్య పందుల సంచారం రోజురోజుకు పెరిగి పోతుందని గ్రామస్తులు ఆవే దన వ్యక్తం చేస్తు న్నారు. గ్రామంలో నిత్యం ప్రజలు తిరిగే రద్దీ ప్రాంతమైన డొంక, పెద్దమ్మ బైలు, సంత మార్కెట్, హరిజన పేట, ఉన్నత పాఠ శాల, ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం, దళిత కాల నీలలో పందులు నిత్యం మురికిని తింటూ దుర్వాసనతో సంచరిస్తున్నాయన్నారు. గ్రామంలో ఎక్కడ పడితే అక్కడ పందులు గుంపులు గుంపులుగా ప్రత్య క్షమౌ తున్నాయన్నారు. దీంతో గ్రామంలో అనేకసార్లు వాహనదారులు, కూలీలు, విద్యార్థులు, వృద్ధులు ఎంతో మంది కిందపడి గాయాలపాలైన సంఘటనలు కోకొల్లలు. పందుల గుంపుల సంచారంతో గ్రామంలో దుర్వాసన వెదజల్లు తుందన్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసు కోవాలని లేదంటే గ్రామంలో పందుల సంచారం దాటికి ప్రజలు విష జ్వరాల బారిన పడాల్సి వస్తుందన్నారు.

నిష్కళంక రాజకీయ జీవితానికి చుక్కాని కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్

విశాలాంధ్ర బ్యూరో–అనంతపురం: నీతికి, నిజాయితీకి, నిష్కళంక రాజకీయ జీవితానికి, ప్రజాప్రయోజనాల రాజకీయ నిబద్ధతకు మారుపేరు కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్ అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు డి.జగదీష్ కొనియాడారు. కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్ 36వ వర్ధంతిని సమతాగ్రామ్ లో అనంతపురం రూరల్ మండల సీపీఐ సహాయ కార్యదర్శి నరేష్ అధ్యక్షతన ఘనంగా నివాళులర్పించారు. జగదీష్ మాట్లాడుతూ కామ్రేడ్ నీలం రాజశేఖరరెడ్డి, తరిమెల నాగిరెడ్డి, వి.కె. ఆదినారాయణరెడ్డిలతో కలిసి జిల్లాలో జరిగిన కమ్యూనిస్టు ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్నాడన్నారు. కళ్యాణదుర్గం, కదిరి తదితర ప్రాంతాలలో ఫ్యూడల్ భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు, పెత్తందారి వ్యతిరేక పోరాటాలు నిర్వహించాడన్నారు. ఎమ్మెల్సీగా పనిచేసినా సాధారణ జీవితాన్ని గడిపి ఎంతోమందికి ఆదర్శప్రాయుడిగా నిలిచాడన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత నేటి కమ్యూనిస్టులపై ఉందన్నారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది ఐదుకల్లు రవీంద్రనాథ్, జిల్లా కార్యదర్శి సి.జాఫర్, సహాయ కార్యదర్శులు పి.నారాయణస్వామి, సి.మల్లికార్జున, కార్యదర్శి వర్గ సభ్యుడు జె.రాజారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.రామకృష్ణ, లింగమయ్య, మల్లికార్జున, పద్మావతి, శ్రీశైలం రాజేష్ గౌడ్, అనంతపురం రూరల్ మండల కార్యదర్శి మేకల రమేష్, సిపిఐ నగర సహాయ కార్యదర్శి అల్లీపీరా, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి, గిరిజన సమైక్య రాష్ట్ర నాయకులు రామాంజనేయులు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు జయలక్ష్మి, ఏఐవైఎఫ్ ధనుంజయ, నాయకులు జీపి ఓబులేసు, నల్లప్ప, రెడ్డప్ప, మహేంద్ర, బలరాముడు, కుల్లాయప్ప, సీపీఐ నగర నాయకులు చాంద్ బాషా, ప్రసాద్, ఫక్రుద్దీన్, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

భక్తాదులకు లడ్డుకార వితరణ

విశాలాంధ్ర–డి.హీరేహాళ్: గొడి సలపల్లి గ్రామంలో శనివారం సర్పంచ్ రామలక్ష్మి మరియు నాయకుడు రాళ్ల తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో బన్నీ మహంకాళి పూజకు వచ్చిన భక్తుల అందరికీ లడ్డుకారా పంపిణీ చేశారు. చుట్టుపక్కల గ్రామాలనుంచి వచ్చిన వారికి కూడా ప్రసాదం పంపిణీ చేశారు. జనం తిమ్మారెడ్డి కుటుంబం చల్లగా ఉండాలని, దేవుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆశీర్వదించారు.

నేటి నుంచి దస్తగిరి స్వామి వార్షికోత్సవం

విశాలాంధ్ర–తాడిపత్రి: పట్టణంలోని బంకమడి వీధి కాలనీలో వెలసిన దస్తగిరి స్వామి వార్షికోత్సవ, ఉరుసు వేడుకలలో అందరూ పాల్గొనాలని దూదేకుల సేవా సంఘం అధ్యక్షుడు పెయింటర్ భాష ఆదివారము విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. 14న సోమవారం గంధం, 15 మంగళవారం ఉరుసు, 16 బుధ వారం అన్నదానం నిర్వహిస్తామన్నారు ముఖ్య అతిథిగా మునిసిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి హాజరవుతారని చెప్పారు.

నేడు పీజీఆర్ఎస్ ప్రజా వినతుల స్వీకరణ రద్దు

విశాలాంధ్ర–నంద్యాల: ఈ నెల 14 తేదీ పల్లె పండుగ – పంచాయతీ వారోత్సవాలు, మద్యం దుకాణాల టెండర్ల ప్రక్రియ ఉన్న నేపథ్యంలో ఈ సోమవారం నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆదివారం తెలిపారు. సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్‌లోని సెంటినరీ హాలులో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా ప్రజలు వ్యయ ప్రయాసల కోర్చి జిల్లా కేంద్రానికి రావద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

నేర ప్రవృత్తికి స్వస్తి పలకండి : ఎస్పీ

విశాలాంధ్ర – నంద్యాల : జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషను పరిధిలో నివసిస్తున్న హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తులను, సంబంధిత పోలీసు అధికారులు స్టేషన్‌కు పిలిచి, సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని జిల్లా ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా కౌన్సెలింగ్ ఇచ్చారు. ప్రస్తుతం జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు.

గల్లంతైన యువకుడు మృతి

విశాలాంధ్ర– బనగానపల్లె: గత శనివారం యాగంటి పల్లె గ్రామానికి చెందిన బోయ మధు రిషి ఎస్సార్‌బీసీ కాలువలో పడి గల్లంతయ్యాడు. ఆదివారం అతని మృతదేహం లభ్యమైంది. మధు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేస్తున్నారు.

ఘనంగా విజయదశమి వేడుకలు

విశాలాంధ్ర–బొమ్మనహాళ్: బొమ్మనహాళ్ మండల వ్యాప్తంగా విజయదశమి వేడుకలు అం బరాన్నంటాయి. శనివారం మండలంలో ప్రజలు ఆనందోత్సవాల నడుమ దసరా వేడుకలు చేసుకోన్నారు. తొమ్మిది రోజుల పాటు వివిధ అలంకారాలలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయదశమి రోజు శమీపూజ, ఆయుధపూజ వాహనాలకు పూజలు చేసుకోన్నారు. మండల కేంద్రంతో పాటు ఉద్దేహళ్, శ్రీధరఘట్ట, గోనేహల్, ఉంతకల్లు, నేమకల్లు గోవిందవాడ, తదితర గ్రామాల్లో విజయదశిమి వేడుకలు వైభవంగా జరుపుకోన్నారు. సాయంత్రం జమ్మీచేట్టుకు వేళ్లి పూజలు నిర్వహించి జమ్మీ ఆకు ఇచ్చి పుచ్చుకుని శుభాకాంక్షంలు తెలుపుకున్నారు.

ఉరవకొండ మండలంలో..

విశాలాంధ్ర–ఉరవకొండ: ఉరవకొండ మండలంలో ప్రజలు ఆనందోత్సవాల నడుమ శనివారం దసరా వేడుకలు చేసుకున్నారు. తొమ్మిది రోజుల పాటు వివిధ అలంకారాలలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయదశమి రోజు శమీ పూజ, ఆయుధ పూజ, వాహనాలకు పూజలు చేసుకున్నారు. ఒకరికొకరు జమ్మీ ఆకు ఇచ్చిపుచ్చుకుంటూ ఆత్మీయ ఆలింగానాలు చేసుకుని శుభాకాంక్షలు తెలుయజేసుకున్నారు. పట్టణ సమీపంలోని జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించడానికి పెద్ద సంఖ్యలు భక్తులు హాజరయ్యారు.